GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

టీ-మీడియా ఆన్‌లైన్ సర్వీసెస్

కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ నిబంధనలు ప్రకారం మీడియా (యూట్యూబ్‌లు, వెబ్‌సైట్‌లు, ఈ పేపర్స్ తదితర) గుర్తింపు కోసం చట్టపరమైన ఇబ్బంది లేకుండా అవసరం అయిన సర్టిఫికెట్లు దరఖాస్తులు ప్రాసెసింగ్ చేయబడును.

టీ- మీడియా ఆన్‌లైన్ సర్వీసెస్ : 8500515365

సంపుటి : 6 | సంచిక : 222 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | బుధవారం : మార్చి 27-2024 | పేజీలు : 3

# తుది దశకు కాంగ్రెస్ అభ్యర్థుల లిస్ట్..

## సామాజిక సమీకరణాలు, సర్వేల ఆధారంగా ఎంపిక

**టీ మీడియా, మార్చి 26, హైదరాబాద్:**
తెలంగాణలో ఎంపీ అభ్యర్థుల్ని ప్రకటించి ఎన్నికల సంగ్రామానికి బీజేపీ, బీఆర్ఎస్ సిద్ధమయ్యాయి. కాంగ్రెస్ మాత్రం రెండు విడతల్లో 9మంది అభ్యర్థులను మాత్రమే ప్రకటించింది. మరో 8 స్థానాలను పెండింగ్‌లో పెట్టింది. ఆ 8 స్థానాల కోసం 16మంది ఆశావాహులు పోటీపడుతున్నారు. మరి అధిష్ఠానం ఎవరిని ఫైనల్ చేస్తుంది? వాళ్ల పేర్లను ఎప్పుడు అనౌన్స్ చేయబోతోంది? అన్న దానిపై ఉత్కంఠ కొనసాగుతోంది. అబ్ కీ బార్.. చార్ సౌ పార్.. అంటూ దేశవ్యాప్తంగా నినదిస్తోన్న భారతీయ జనతా పార్టీ.. తెలంగాణలో డబుల్ డిజిట్ టార్గెట్‌తో లోక్‌సభ ఎన్నికలకు సిద్ధమైంది. 17 స్థానాలకు అభ్యర్థుల్ని ప్రకటించింది. అటు బీఆర్ఎస్ సుదీర్ఘ కసరత్తు, చర్చలు, వడపోతల అనంతరం విడతల వారీగా అభ్యర్థులందరి పేర్లను వెల్లడించింది. అయితే కాంగ్రెస్ మాత్రం అభ్యర్థుల ప్రకటనలో వెనకబడి పోయింది. ఇప్పటిదాకా రెండు లిస్ట్‌లు ప్రకటించింది. అందులో 9మంది పేర్లను మాత్రమే ఫైనల్ చేసింది. మిగతా 8 స్థానాలను పెండింగ్‌లో పెట్టింది. ఆ సెగ్మెంట్‌లలో ఆశావహుల మధ్య పోటాపోటీ నెలకొంది. ఆత్రం సుగుణ.. డాక్టర్ సుమలత.. వీళ్లిద్దరూ ఆదిలాబాద్ పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేయాలని భావిస్తున్నారు. సీటు కేటాయిస్తే కచ్చితంగా గెలిచి చూపిస్తామని కాన్ఫిడెంట్‌గా ఉన్నారు. నిజామాబాద్‌లో జీవన్ రెడ్డి, సునీల్ రెడ్డి మధ్య పోటాపోటీ నెలకొంది. ఎవరి స్టైయిల్‌లో వాళ్లు అధిష్ఠానాన్ని ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారు. కరీంనగర్ స్థానం తమకే కేటాయించాలని ప్రవీణ్ రెడ్డి, వెలిచాల రాజేందర్ పట్టుబడుతున్నారు. ఇద్దరిలో ప్రవీణ్ రెడ్డికి ఎక్కువ అవకాశాలు ఉన్నట్టు తెలుస్తోంది. వరంగల్ సిట్టింగ్ ఎంపీ పసునూరి దయాకర్ మరోసారి రేసులో నిలిచారు. బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ గూటికి చేరిన దయాకర్.. ఛాన్స్ ఇస్తే గెలుపుని కానుకగా ఇస్తానని ధీమాగా



చెబుతున్నారు. అటు దొమ్మటి సాంబయ్య తనకే సిటివ్వాలని పట్టుబడుతున్నారు. ఖమ్మం బరిలో మంత్రి పొంగులేటి సోదరుడు ప్రసాద్ రెడ్డి పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. హాట్ సీట్ కోసం కూల్‌గా ప్రయత్నాలు చేస్తున్నారట ప్రసాద్ రెడ్డి. అయితే ఇదే స్థానంలో పోటీ చేయాలని భావిస్తున్నారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సతీమణి నందిని. ఇక భువనగిరి స్థానంపై చాలా ఆశలు పెట్టుకున్నారు చామల కిరణ్ కుమార్. మొన్నటిదాకా కోమటిరెడ్డి లక్ష్మి బరిలో ఉంటారని ప్రచారం జరిగినా.. అందులో ఏమాత్రం నిజం లేదని క్లారిటీ ఇచ్చారు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. ఈ క్రమంలోనే నేనున్నానంటూ సీన్‌లోకొచ్చారు కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి. మల్కాజిగిరి సీటు ఆశలు గల్లంతు కావడంతో భువనగిరికి షిఫ్ట్ కావాలని డిసైడ్ అయ్యారట. దీంతో చామల, కంచర్ల మధ్య పోటీ నెలకొంది. మెదక్‌లో మైనంపల్లి హన్మంతరావు %--% నీలం మధు ఎవరి స్టైయిల్‌లో వాళ్లు సీటు కోసం పైరవీలు చేస్తున్నారట. అటు హైదరాబాద్ సెగ్మెంట్‌లో షబానా తబుస్సుం గట్టి ప్రయత్నాలే చేస్తున్నారట. అలాగే అలీ మస్కటి కూడా అవకాశం ఇవ్వాలని కోరుతున్నారటఅభ్యర్థుల ఎంపికలో అధిష్ఠానం మాత్రం ఆచితూచి వ్యవహరిస్తోందంటున్నారు కాంగ్రెస్ పార్టీ నేతలు. వ్యక్తిగత పరపతి, ఆర్థిక పరిస్థితి, సామాజిక సమీకరణాలు, సర్వేల ఆధారంగా ఎంపిక ఉంటుందంటున్నారు. కాస్త లేట్ అయినా బీజేపీ, బీఆర్ఎస్‌లకు ధీటైన నేతలు బరిలో నిలుస్తారని నమ్మకంగా చెబుతున్నారు. ఫైనల్‌గా పార్లమెంట్ బరిలో ట్రయాంగిల్ ఫైట్ రసవత్తంగా మారడం ఖాయంగా కనిపిస్తోంది.




# కవితకు 14 రోజుల జ్యుడిషియల్ రిమాండ్

**టీ మీడియా, మార్చి 26, ఢిల్లీ :**
ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు మరో బిగ్ షాక్ తగిలింది. ఈ కేసులో కవితకు మధ్యంతర బెయిల్ ఇచ్చేందుకు రౌస్ ఎవెన్యూ కోర్టు నిరాకరించింది. ఆమెకు 14 రోజుల జ్యుడిషియల్ రిమాండ్ విధించింది. ఈ మేరకు కవితను తీహార్ జైలుకు తరలించాలని అధికారులను ఆదేశించింది. దీంతో ఏప్రిల్ 9వ వరకు కవిత తీహార్ జైలులో ఉండనున్నారు. జ్యుడిషియల్ రిమాండ్ నేపథ్యంలో జైలుకు తరలించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. కవిత మధ్యంతర బెయిల్ పిటిషన్‌పై ఏప్రిల్ 1న విచారణ చేపడతామని రౌస్ ఎవెన్యూ న్యాయస్థానం స్పష్టం చేసింది.

# లాకప్‌లో పేపర్లే ఇవ్వలేదు

## కేజ్రీవాల్ ఆదేశాలు ఎలా జారీ చేశారు ..?



**టీ మీడియా, మార్చి 26, ఢిల్లీ :**
ఈడీ కస్టడీలో ఉన్న సీఎం అరవింద్ కేజ్రీవాల్ ఆదేశాలు జారీ చేశారంటూ ఢిల్లీ మంత్రి ఆతిశీ మార్లీనా ఆదివారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం ఆదేశాలంటూ ఓ కాగితం చూపించారు. ఈ విషయాన్ని ఈడీ తీవ్రంగా పరిగణించింది. కస్టడీ సమయంలో కేజ్రీవాల్‌కు కంప్యూటర్ లేదా కాగితాలను తాము సమకూర్చలేదని ఈడీ చెబుతోంది. ఆదేశాలు బయటకు ఎలా వెళ్లాయో తెలుసుకునేందుకు చర్యలు చేపట్టింది. కాగితం ఎక్కడి నుంచి వచ్చిందో తెలుసుకొనేందుకు ఆప్ మంత్రి ఆతిశీ మార్లీనాను ఈడీ ప్రశ్నించే అవకాశం ఉంది. దీంతో పాటు జైల్లో కేజ్రీవాల్ కదిలికలను గమనించేందుకు సీసీ టీవీ దృశ్యాలను కూడా పరిశీలించవచ్చని చెబుతున్నారు. కేజ్రీవాల్‌కు జైలు నుంచే పాలన సాగించేందుకు చట్టపరంగా ఏ విధమైన అడ్డంకులూ లేవు. అయితే జైలు నిబంధనలు దీనికి అవరోధాలుగా నిలుస్తాయని న్యాయనిపుణులు చెబుతున్నారు. కేజ్రీవాల్‌ను గృహ నిర్బంధం చేస్తే ఆయనకు పాలన సులభతరం అవుతుందని, అయితే అలా చేసేందుకు ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వినయ్‌కుమార్ సక్సేనా అనుమతి తప్పనిసరిగా ఉండాలి.

# లోక్ సభ ఎన్నికల తర్వాత

## బీజేపీలోచేరే మొదటి వ్యక్తి సీఎం రేవంత్ రెడ్డి

-కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు



**టీ మీడియా, మార్చి 26, హైదరాబాద్:** లోక్ సభ ఎన్నికల తర్వాత సీఎం రేవంత్ రెడ్డి బీజేపీలో చేరే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ చైర్మన్ కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. తాను జీవితాంతం కాంగ్రెస్ లో ఉంటానని రేవంత్ ఎప్పుడూ చెప్పలేదన్నారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ఢిల్లీకి రూ.250 కోట్లు బదిలీ చేశారని ఆరోపించారు. జేబులో కత్తెరతో తిరుగుతున్న రేవంత్‌ను జేబు దొంగ అని పిలిచారు. ఫోన్ ట్యాపింగ్ జరిగితే విచారణ చేపట్టాలని సీఎం రేవంత్ ను అన్నారు. దర్యాప్తు లోపభూయిష్టంగా తేలితే నిందితులపై చర్యలు తప్పవన్నారు. రేవంత్‌కి ఎవరూ భయపడరని అన్నారు. తాము చేయగలిగిందేమీ లేదన్నారు. బిల్డర్‌ను బెదిరించి రేవంత్ డబ్బులు వసూలు చేశాడని తనకు మూడు నెలల తర్వాతే భవన నిర్మాణ అనుమతి ఎందుకు ఇచ్చారని ప్రశ్నించారు. భారతీయ జనతా పార్టీ నాయకులు దొంగతనం అభియోగాలు మోపాలని బెదిరిస్తున్నారని వారు ఎత్తిచూపారు. పార్లమెంటు ఎన్నికల్లో దేశవ్యాప్తంగా 40 సీట్లు కూడా గెలవలేరని అన్నారు. రేవంత్ రెడ్డి ఓ ముఖ్యమంత్రిలా మాట్లాడడం లేదని అన్నారు.

## వైసీపీ నేతలవి

# ఆటవిక చర్యలు

టీడీపీ అధినేత చంద్రబాబు



**టీ మీడియా, మార్చి 26, తిరుపతి :**
వైసీపీ నేతల ఆటవిక చర్యలతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని టీడీపీ అధినేత చంద్రబాబు మండి పడ్డారు. కాకినాడలో పూజారులపై దాడిని ఆయన ఖండించారు. అర్చకులను కాలితో తన్నడం, కొట్టడం హేయమైన చర్యన్నారు. ఇది వైసీపీ నేతల మదానికి నిదర్శనమన్నారు. 'అర్చకుడు అంటే దేవుడు, భక్తుడికి మధ్య అనుసంధాన కర్తగా భావిస్తాం. వారి కాళ్లకు మొక్కే సాంప్రదాయం మనది. వారిపై దాడి చేయడం పై ఫైర్‌అయ్యారు. ఐదేళ్ల జగన్ పాలనలో రాష్ట్రంలో ప్రశాంతంగా జీవనం సాగించలేని పరిస్థితి నెలకొందన్నారు. "కాకినాడ శివాలయంలో పూజ సరిగా చేయలేదని గర్భగుడిలో అర్చకులపై వైకాపా నేత సిరియాలు చంద్రరావు దాడి చేశాడు. భగవంతుడి సేవ తప్ప మరో ధ్యాసలేని అర్చకులపైనా ప్రతాపమా? పూజారులపై దాడి చేసిన వైసీపీ నేతను తక్షణమే అరెస్టు చేయాలి. మరో రెండు నెలల్లో ప్రజా ప్రభుత్వం రాబోతోంది. ఈలోగా చర్యలు చేపట్టాలని రాష్ట్ర పోలీసులకు విన్నవిస్తున్నా" అని పేర్కొన్నారు.

# వ్యాపారులు ఎంపీలు, ఎమ్మెల్యేలవుతున్నారు

## తమ్మినేని వీరభద్రం



**టీ మీడియా, మార్చి 26, భువనగిరి :**
వ్యాపారులు ఎంపీలు, ఎమ్మెల్యేలవుతున్నారని.. దీన్ని సీపీఎం ఖండిస్తుందని ఆ పార్టీ నేత తమ్మినేని వీరభద్రం అన్నారు. భువనగిరి పట్టణంలో సీపీఎం నేత తమ్మినేని వీరభద్రం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ గతంలో చేసిన వాగ్ధాలను అమలు చేయడం లేదన్నారు. మహిళలపై అత్యాచారాలు జరుగుతున్నాయని ఆరోపించారు. బీజేపీ 8వేలకోట్లు, కాంగ్రెస్‌కు 2వేల కోట్లు విరాళాలు వచ్చాయన్నారు. ఎలక్టోరల్ బాండ్లను సీపీఎం వ్యతిరేకించిందన్నారు. కోర్టు కేసుల్లో ఇంప్లీడ్ అయ్యామన్నారు. పార్టీ మార్పు అనేది సాధారణమైందని.. అధికారంలో నుంచి పార్టీ ప్రతిపక్షంలోకి వెళ్తే.. నాయకులు పార్టీలను వీడుతున్నారన్నారు. అధికారం లేకపోతే పార్టీ ఖాళీ అవుతుందన్నారు. భువనగిరి సీపీఎం అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించాలని కోరారు. తనను అభ్యర్థిగా ఎంపిక చేసిన నేతలకు జహంగీర్ ధన్యవాదాలు తె లిపారు. సుదీర్ఘంగా రాజకీయాల్లో ఉన్నానని.. చేసిన పోరాటాలు వృథా కాలేదన్నారు. ఆర్థికంగా కొంత పార్టీ వెనుకబడిందని.. ప్రజలు అందరు కలిసి విరాళాలు వేసుకొని సర్పంచ్‌గా గెలిపించారన్నారు. ప్రశ్నించే వారిని గెలిపించాలని సీపీఎం పార్టీ విజ్ఞప్తి చేస్తుందన్నారు. జూలకంటి రంగారావు ధన బలానికి, నిజాయితీగా పని చేస్తున్న ఎన్నికలుగా భువనగిరి ఎంపీ ఎన్నికలుగా చూడాలన్నారు. పార్టీల ఫిరాయించే వారికి బుద్ధి చెప్పాలన్నారు. చెరువుల్లో నీటి చుక్క లేదని.. సాగు, తాగు నీటికి ప్రస్తుతం ఇబ్బందిగా ఉందన్నారు. రైతుబంధు రాలేదని.. రైతులను ఆదుకోవాలన్నారు. కూలీల వలసలను ఆపాలని విజ్ఞప్తి చేశారు.

## ఎన్నికల ప్రచారానికి

# ముందస్తు అనుమతి తప్పనిసరి..

## -ఎన్నికల కమిషన్ కీలక ఆదేశాలు..

**టీ మీడియా, మార్చి 26,అమరావతి:**రాష్ట్రంలో త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికల కోసం ఎలక్షన్ కమిషన్ అన్ని జాగ్రత్తలు తీసుకుంటోంది. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినప్పటి నుంచి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, ఎస్పీలతో ఎప్పటికప్పుడు సమీక్షలు చేస్తున్నారు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముకేష్ కుమార్ మీనా. ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు దిశానిర్దేశం చేస్తున్నారు. ఇప్పటికే ఇటీవల హింసాత్మక ఘటనలు జరగడంపైనా ఎన్నికల కమిషన్ సీరియస్‌గా స్పందించింది. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన వెంటనే మూడు జిల్లాల్లో జరిగిన వయిలెన్స్‌పై సీఈఓ మీనా ఘాటుగా స్పందించారు. నంద్యాల, పల్నాడు, ప్రకాశం జిల్లాల్లో జరిగిన ఘటనలకు సంబంధించి ఆయా జిల్లాల కలెక్టర్లను స్వయంగా పిలిపించుకుని వివరణ కోరారు. భవిష్యత్తులో ఎక్కడా హింసాత్మక ఘటనలు జరగకుండా చూడాలని పోలీస్ అధికారులకు సూచించారు. ఇదే సమయంలో అన్ని రాజకీయ పార్టీల నేతలతో జిల్లాల ఎస్పీలు సమావేశం ఏర్పాటుచేసి గట్టిగా వార్నింగ్ ఇవ్వాలని కూడా సూచించారు. ఎక్కడ హింస జరిగినా సహించేది లేదని హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే సమస్యాత్మక ప్రాంతాలు, సమస్మాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించిన ఎన్నికల అధికారులు ఆయా ప్రాంతాల్లో నిఘాను కట్టుదిట్టం చేసారు. అక్రమ మద్యం, నగదు అరికట్టేందుకు అంతర్రాష్ట్ర, అంతర్ జిల్లా సరిహద్దులతో పాటు జిల్లాల్లోని కీలక ప్రాంతాల్లో చెక్ పోస్టులు ఏర్పాటుచేసి తనిఖీలు చేస్తున్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఎన్నికలను అత్యంత పారదర్శకంగా జరుపుతామని అధికారులు చెబుతున్నారు. ఇక ఎన్నికల ప్రచారంలోనూ ఎలాంటి సమస్యలు రాకుండా కీలక నిర్ణయాలు తీసుకున్నారు ఎన్నికల కమిషన్ అధికారులు. ఎన్నికల ప్రచారం, నామినేషన్ల దాఖలుపై గుర్తింపు పొందిన పార్టీల ప్రతినిధులకు ప్రత్యేకంగా వివరించారు సీఈఓ మీనా. ఎన్నికల ప్రచారానికి ముందస్తు అనుమతి తప్పనిసరని స్పష్టం చేసారు.




ఆన్‌లైన్ అనుమతులు, నామినేషన్లు, అఫిడవిట్ల దాఖలు కోసం..ఎన్నికలకు మరో 50 రోజులు సమయం ఉన్నప్పటికీ ఇప్పటికే పొలిటికల్ హీట్ పెరిగిపోతుంది. ఇప్పటికే అభ్యర్థులు ప్రచారం కూడా మొదలుపెట్టేసారు. అయితే ఎన్నికల కోడ్ అమల్లో ఉంటంతో రాష్ట్ర వ్యాప్తంగా 144 సెక్షన్ అమల్లో ఉంటుందని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముకేష్ కుమార్ మీనా తెలిపారు. అందుకే రాజకీయ పార్టీలు, వారి ప్రతినిధులు నిర్వహించే సభలు, సమావేశాలు, ర్యాలీలు, ఊరేగింపులు, ఇంటింటి ప్రచారం, కరపత్రాల పంపిణీ వంటి ప్రచార కార్యక్రమాలకు ముందస్తు అనుమతి తీసుకోవాలని రాజకీయ పార్టీల నాయకులకు మీనా సూచించారు. ముందస్తు అనుమతి కొరకు సువిధా పోర్టల్‌ను వినియోగించుకోవాలని తెలిపారు. అనుమతి కోసం 48 గంటలకు ముందుగానే సువిధా యాప్ ద్వారా లేదా నేరుగా సంబంధిత రిటర్నింగ్ అధికారికి ధరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. దరఖాస్తు చేసుకున్న 24 గంటల్లోనే అనుమతులు మంజూరు చేయడం జరుగుతుందని మీనా తెలిపారు. మరోవైపు ఎన్నికల్లో ఈసారి ఆన్‌లైన్ ద్వారా కూడా నామినేషన్‌లు దాఖలు చేసే అవకాశం ఇచ్చారు. ఆన్లైన్ నామినేషన్లు, అఫిడవిట్‌లను దాఖలు చేసేందుకు కూడా సువిధా పోర్టల్‌ను ఈసీఐ డిజైన్ చేసినట్టు సీఈఓ చెప్పారు. ఎక్కడా ఎన్నికల కోడ్ ఉల్లంఘించకుండా ప్రశాంత వాతావరణంలో ప్రచారం జరుపుకోవాలని సూచించారు.

# లైసెన్సు కలిగిన తుపాకులు సరెండర్ చేయాలి

- పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్




**టీ మీడియా, మార్చి 26, గోదావరిఖని :**
రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలోని లైసెన్సు కలిగిన తుపాకులను వెంటనే సరెండర్ చేయాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్.ఆదేశాలు జారీచేశారు. పార్లమెంట్ ఎన్నికకు షెడ్యూలు విడుదలైన నేపథ్యంలో పోలీసుశాఖ ఈ మేరకు చర్యలు చేపట్టింది. ఆయుధాల చట్టం 1959 సెక్షన్ 21 ప్రకారం కమిషనరేట్ పరిధిలో నివసిస్తూ,లైసెన్సు తుపాకులు కలిగి ఉన్నవారంతా సమీపంలోని పోలీసుస్టేషన్‌లో డిపాజిట్ చేయాలి. ఎన్నికల నేపథ్యంలో శాంతి భద్రతలకు భంగం వాటిల్లకుండా,ఎలాంటి హింసాత్మక ఘటనలు చోటు చేసుకోకుండా ఎన్నికల సందర్భంగా ముందస్తుగా ఆయుధాలు డిపాజిట్ చేయాలి.అలా చేయని వారిపై కేసులు పెట్టేందుకు వెనకాడమని మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో సీపీ తెలిపారు. డిపాజిట్ చేసిన ఆయుధాలను ఎన్నికల ప్రక్రియ ముగిసిన అనంతరం తిరిగి తేదీ: 07-06-2024 రోజున తీసుకోవచ్చని సూచించారు.ఈ విషయంలో జాతీయ బ్యాంకులు,ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేసే భద్రతా సిబ్బంది,గార్డు డ్యూటీలో ఉన్నవారికి మినహాయింపు ఉంటుందని తెలిపారు.

# కొప్పుల వ్యూహమేంటీ..?

- అసెంబ్లీ ఎన్నికల్లో 7 చోట్ల ఓడిన బీఆర్ఎస్..

**టీ మీడియా, మార్చి 26,పెద్దపల్లి బ్యూరో :**

ముందు నుయ్యి వెనక గొయ్యి అన్నట్టుగా మారిందట ఆ లీడర్ పరిస్థితి..! ఆరుసార్లు ఎమ్మెల్యేగా, నిన్నటి దాకా మంత్రిగా ఉన్న ఆయనకు జిల్లాలో ఎదురేలేని పరిస్థితి..! అయితే అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత తాజాగా ఎంపీగా బరిలోకి దిగుతున్నారు. లోక్‌సభ నియోజకవర్గం పరిధిలో తనకున్న పరిచయాలు, పలుకుబడి కలిసి వస్తుందని భావించారు. తీరా గ్రౌండ్‌లోని వెళ్లిన కొద్దీ ప్రతికూల పరిస్థితులు ఎదురవుతుండటంతో షాక్ అవుతున్నారట. సెకండ్ క్యాడర్ కాస్తా.. అధికార పార్టీ కాంగ్రెస్ కండువా కప్పుకుంటున్నారట. తన పేరు ప్రతిష్టలు.. కేసీఆర్ చేసిన అభివృద్ధి గెలిపిస్తుందనుకుంటే.. చుక్కలు కనిపిస్తున్నాయట పెద్దపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు..!కొప్పుల ఈశ్వర్.. 2004 నుంచి ఓటమి లేకుండా గెలిచిన చరిత్ర ఆయనది.. కేసీఆర్ రెండవ ప్రభుత్వంలో మంత్రిగానూ పనిచేశారు. పార్టీలో సీనియర్ నాయకుడు కావడం, జిల్లాలో విస్తృత పరిచయాలు, రాజకీయాలపై పట్టు ఉన్న నేతగా మంచి పేరు ఉంది. ఇరవై ఏళ్ల పాటు ఎమ్మెల్యేగా పని చేసిన అనుభం ఆయనది. అయితే ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి చెందారు. ఓటమి తర్వాత పెద్దపల్లి పార్లమెంట్ నుంచి ఈశ్వర్‌ని అభ్యర్థిగా ప్రకటించారు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్. కోల్ బెల్ట్ ఏరియాలో విస్తరించి ఉన్న స్థానం కావడంతో.. కార్మిక నేతగా పనిచేసిన అనుభవం ఉన్న ఆయన్ని వ్యూహాత్మకంగానే ఎంపిక చేశారు గులాబీ బాస్.ఇక్కడ వరకు బాగానే ఉంది. తనకున్న పరిచయాలతో గెలుపు సాధించవచ్చనే లెక్కలూ వేసుకున్నారట ఈశ్వర్. టికెట్ దక్కిన తర్వాత ఫీల్డ్‌కి వెళితే అసలు విషయం అర్ధమమవుతుందట.






పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలలో విస్తరించి ఉన్న లోక్‌సభ నియోజకవర్గం పరిధిలో ఒక్క ఎమ్మెల్యే కూడా కారు పార్టీకి లేకపోవడం, క్యాడర్‌లో నిరాశ ఉందట. ఓడిన అభ్యర్థులు ఇంకా షాక్ నుంచి కోలువడం లేదట. ఎన్నికల ప్రచారంలో వేగంగా పాల్గొనలేకపోతున్నారట. కొన్నిచోట్ల ఇంత వరకు ప్రచారమే మొదలుపెట్టలేదట కార్యకర్తలు.లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోని మంచిర్యాల, బెల్లంపల్లి, చెన్నూరు, మంథని, రామగుండం, పెద్దపల్లి, తాను ప్రాతినిధ్యం వహించిన ధర్మపురిలో ఎన్నికల తర్వాత కాంగ్రెస్ ధాటికి గులాబీ పార్టీ సెకండరీ క్యాడర్ పెద్ద ఎత్తున హస్తం పార్టీలో చేరిపోయారు. స్థానిక సంస్థల్లో ఉన్న మెజారిటీ కార్పొరేటర్లు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోవడంతో ఫీల్డ్‌లో పార్టీకి ప్రతికూల పరిస్థితిని ఎదుర్కొంటుంది. అదీ గాక ఓడిన ఎమ్మెల్యేలు నియోజకవర్గాల్లో మొక్కుబడిగా తిరుగుతున్నారట. దీంతో మిగిలిన శ్రేణులను పట్టించుకునే నాథుడే లేకుండా పోయారనే చర్చ సాగుతుంది. చోటా మోటా నేతలంతా సోషల్ మీడియాకే పరిమితమై ఆహా.. ఓహో అంటున్నారే తప్ప జనంలోకి వెళ్లడం లేదనేది బాహాటంగా విమర్శలు వస్తున్నాయట.పార్టీ క్యాడర్ పరిస్థితి ఇలా ఉంటే.. పారిశ్రామిక ప్రాంతం కావడంతో కార్మిక నేతగా తనుకన్న పరిచయాలతో బండిని లాగిద్దాం అనుకుంటే అక్కడ పరిస్థితి ఇబ్బందిగా ఉందట. సింగరేణిలో ఇటీవలి గుర్తింపు ఎన్నికల్లో పార్టీ అనుబంధ సంఘం టీబీజీకేఎస్ ఓడిపోయింది. అయితే తన ఇమేజ్‌తో కార్మికులను కలిసే ప్రయత్నం చేస్తున్నారు కొప్పుల ఈశ్వర్. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో సింగరేణికి చేసిన పనులను గుర్తు చేస్తున్నారు.ముఖ్యంగా ఈ నియోజకవర్గంలో సింగరేణి కార్మికుల ఓట్లు కీలకంగా మారానున్నాయి. గతం కొప్పుల కూడా సింగరేణి కార్మికుడు కావడంతో ఈ ఓట్లపై ఆశలు పెట్టుకున్నారు. బెల్లంపల్లి, చెన్నూరు, మంచిర్యాల, రామగుండం, మంథని శాసనసభ నియోజకవర్గాల పరిధిలో సింగరేణి కార్మికుల ఓట్లే కీలకంగా ఉంటాయి. ఇవి గాక, సింగరేణి కాంట్రాక్టు కార్మిక కుటుంబాలు, ఆర్ఎఫ్‌సీఎల్, ఎన్టీపీసీ, సిమెంట్ పరిశ్రమల కార్మికుల ఓట్లు కూడా గణనీయంగా ఉన్నాయి. మరోవైపు తన స్వంత నియోజకవర్గం ధర్మపురిపై ఆశలు పెట్టుకున్నారు. ఇక్కడ అధిక ఓట్లు వస్తే, గట్టి పోటీ ఇచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు.ఇక పెద్దపల్లి లోక్‌సభ నియోజకవర్గంలో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీఆర్ఎస్ అభ్యర్థులు ఖరారయ్యారు. దీంతో త్రిముఖ పోరు ఉండే అవకాశముంది. కాంగ్రెస్ నుంచి గడ్డం వంశీ, బీజేపీ నుంచి గోమాస శ్రీనివాస్ బరిలోకి దిగుతున్నారు. కాంగ్రెస్, బీజేపీని తట్టుకుని, ఈశ్వర్ దూకుడు పెంచుతూనే క్యాడర్‌లో ఉత్సాహం వస్తుందనే భావన పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలో నెలకొంది.

# నాపై కేసులు పెట్టాలని ఎంతోమంది ప్రయత్నించారు

- మాజీ మంత్రి ఎర్రబెల్లి

**టీ మీడియా, మార్చి 26, హైదరాబాద్:**



మీడియా వాస్తవాలు తెలుసుకుని రాయాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సూచించారు. తన 40 ఏండ్ల రాజకీయ జీవితంలో నిజాయితీగా ఉన్నాయని అన్నారు. తనపై కేసులు పెట్టాలని అనేకమంది ప్రయత్నాలు చేశారని తెలిపారు. తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. శరణ్ చౌదరి అనే వ్యక్తి తనపై ఆరోపణలు చేసినట్లు మీడియాలో చూశానని, తన విచారణలో అతడు బీజేపీలో ఉన్నట్లు తెలిసిందన్నారు. భూముల దందాలు, మోసాలు చేస్తున్నాడని అతడిని బీజేపీ తొలగించిందని చెప్పారు. ఎన్నారైలను కూడా కోట్ల రూపాయాలు మోసం చేసినట్లు తెలిసిందని వెల్లడించారు. అతని తనకు ఎలాంటి సంబంధం లేదన్నారు. విజయవాడకు చెందిన విజయ్ అనే ఎన్నారై దగ్గర శరణ్ చౌదరి రూ.5 కోట్లు తీసుకున్నాడని చెప్పారు. విజయ్ ఎవరో తనకు పరిచయం లేదని వెల్లడించారు. ఎన్నారైలు విజయ్‌ని తన దగ్గరికి తీసుకొచ్చారని, పోలీస్ కమిషనర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించాని తెలిపారు. శరణ్ చౌదరిపై అనేక చీటింగ్ కేసులు ఉన్నాయని, అతనితోపాటు ఆయన భార్య పాస్ పోర్ట్ కూడా పోలీసులు సీజ్ చేశారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎన్ఆర్ఐ విజయ్ పంపించిన వీడియోను మీడియాకు చూపించారు. తనకు ఎర్రబెల్లి దయాకర్ రావుకు ఎలాంటి సంబంధం లేదని విజయ్ అన్నారు. రూ.20 కోట్లు పెట్టుబడి పెట్టాలని శరణ్ చౌదరి కోరాడని, దొంగ డాక్యుమెంట్లు సృష్టించి తమను మోసం చేశాడని చెప్పారు.



## ఏపీలో ఆయిల్ శుద్ధి కేంద్రంలో అగ్నిప్రమాదం

- తప్పిన ప్రాణాపాయం

**టీ మీడియా, మార్చి 26, విజయవాడ :**

ఏపీలో అగ్నిప్రమాదం సంభవించింది. మంగళవారం ఉదయం విజయవాడలోని న్యూ ఆటోనగర్‌లోని ఆయిల్‌శుద్ధిలో ఈ ఘటన చోటుచేసుకుంది. భారీగా మంటలు చెలరేగడంతో ఆ ప్రాంతంలో దట్టంగా పొగ అలుముకుంది. స్థానికుల సమాచారంతో ఘటనాస్థలికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది ఫైర్ ఇంజిన్లతో మంటలు ఆర్పారు. దాదాపు మూడు గంటలపాటు శ్రమించి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ప్రమాద సమయంలో సిబ్బంది ఎవరూ లేకపోవడంతో ప్రాణాపాయం తప్పినట్లు నిర్వాహకులు తెలిపారు. ఆస్తినష్టం భారీగా జరిగినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. షార్ట్‌సర్క్యూట్ కారణంగానే ప్రమాదం జరిగినట్లు అనుమానిస్తున్నారు. ఘటనపై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేపడతామని అగ్నిమాపక శాఖ ఏడీ శ్రీనివాసులు తెలిపారు. వేసవి కాలంలో అగ్నిప్రమాదాలు జరుగుతుంటాయని, కానీ ప్రజలు చాలా అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ముందు జాగ్రత్త వహిస్తే పెను ప్రమాదాల నుంచి తప్పించుకునే అవకాశం ఉంటుందని చెప్పారు.

# బిజెపి పార్లమెంట్ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్

**టీ మీడియా, మార్చి 26, వనపర్తి బ్యూరో :**



బీజేపీ వనపర్తి అసెంబ్లీ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన లక్ష్మీ కృష్ణ గార్డెన్స్ లో నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన పార్లమెంట్ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ మాట్లాడుతూ కేంద్రంలో మరొకసారి మోడీ ప్రభుత్వం లక్ష్యంగా బిజెపి లక్ష్యమైన 400 సీట్లలో నాగర్ కర్నూల్ పార్లమెంటు ఉండేలా ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాల్సిన అవసరం ఉందని, బిజెపి గెలిస్తే దేవరకొండ గద్వాల రైల్వే లైను సాధిస్తానని, వనపర్తి పట్టణం మీదుగా జాతీయ రహదారి మరియు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు యువతకు ఉపాధి లక్ష్యంగా మోడీ గారి ఆశీస్సులతో పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తానని పేర్కొన్నారు. పార్లమెంటు సభ్యులు పి రాములు మాట్లాడుతూ.. గత 30 ఏళ్లుగా శాసన సభ్యునిగా మంత్రిగా, పార్లమెంటు సభ్యునిగా ఎక్కడ కూడా ఒక రూపాయి కొరకు చేయి చాచలేదని అవినీతికి ఆస్కారం లేని ప్రజాసేవ లక్ష్యంగా పనిచేశానని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి సారధ్యంలో దేశ సేవ చేయడానికి పోతుగంటి భరత్ ప్రసాద్ మీ ముందుకు వస్తున్నారని పెద్ద మనసుతో అందరూ దీవించి పార్లమెంటు సభ్యునిగా అవకాశం ఇవ్వాలని పేర్కొన్నారు. జాతీయ ఓబిసి కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి మాట్లాడుతూ 6 గ్యారంటీల మాటున 420 అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఒక హామీ నెరవేర్చలేదని కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే కరెంటు కష్టాలు వస్తాయని, అవినీతి రాజ్యమేలుతుందని, నిన్న హైదరాబాదులో హోలీ పండుగ సందర్భంగా హోలీ ఆడుతున్న బంజారా కమ్యూనిటీకి చెందిన ప్రజలను ఒక వర్గం వారు అకారణంగా దాడి చేయడం కాంగ్రెస్ సంస్కృతిని గుర్తు చేస్తుందని హైదరాబాదు నియోజకవర్గంలో బిజెపి పార్లమెంట్ అభ్యర్థి మాధవి లత గారు గెలుస్తున్నారని అక్కసుతో కాంగ్రెస్ అండతో మజిలీస్ గుండాల దాడిని బిజెపి తీవ్రంగా ఖండిస్తుందని ఈ దాడికి ప్రతిఫలం రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఘోర పరాజయం తప్పదని ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివృద్ధివైపు అడుగులు వేయాలని అశాంతికి కారణమైన వారిని వారిపై చర్య తీసుకోకపోతే తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు డి నారాయణ, జిల్లా పరిషత్ చైర్మన్ ఆర్ లోకనాథ్ రెడ్డి, డి సి సి బి డైరెక్టర్ జక్క రఘునందన్ రెడ్డి, రాష్ట్ర గిరిజన మోర్చా నాయకులు మంగ్యా నాయక్, గద్వాల జిల్లా అధ్యక్షులు పి రామచంద్రారెడ్డి, నాగర్కర్నూల్ జిల్లా అధ్యక్షులు ఇల్లేని సుధాకర్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబి రెడ్డి వెంకట్ రెడ్డి, అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, డా. ఏ. రాజ వర్ధన్ రెడ్డి, మున్నూరు రవీందర్, మెంటపల్లి పురుషోత్తం రెడ్డి, బి శ్రీశైలం, జ్యోతి రమణ, అక్కల రామన్ గౌడ్, కే మాధవరెడ్డి, కుమారస్వామి, సీతారాములు, వెంకటేశ్వర్ రెడ్డి, సుమిత్రమ్మ, గౌన్ హేమారెడ్డి, బాశెట్టి శ్రీనివాసులు, విష్ణువర్ధన్ రెడ్డి ,చిత్తారి ప్రభాకర్, దాసరాజు, ప్రవీణ్, బచ్చు రాము, పెద్దిరాజు, చెన్నయ్య, మనివర్ధన్, గొర్ల బాబురావు, బోయల రాము, బుచ్చిబాబు, గౌడ్ రాజశేఖర్ గౌడ్, అశ్విని, రాధ, వారణాసి కల్పన, కదిరే మధు, కొమ్ము సామేలు తదితరులు పాల్గొన్నారు.



## కడిగిన ముత్యం మాదిరిగా బయటకు వస్తా

- ఎమ్మెల్సీ కవిత

**టీ మీడియా, మార్చి 26, ఢిల్లీ :**

తనపై పెట్టింది మనీలాండరింగ్ కాదని, పొలిటికల్ లాండరింగ్ కేసు అని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు.తనను తాత్కాలికంగా జైలుకు పంపొచ్చు కానీ,ఆత్మ స్థైరా య్యన్ని దెబ్బతీయలేరన్నారు.ఈ కేసులో ఒక నిందితుడు ఇప్పటికే బీజేపీలో చేరారని, ఇంకోక్కరికి లోకసభ ఎన్నికలలో బీజేపీ టికెట్ ఇచ్చిందని ఆమె తెలిపారు.ఈడీ మంగళవారం తనను కోర్టులో హాజరుపర్చేందుకు తీసుకువచ్చిన సందర్భంగా కవిత మాట్లాడారు. అలాగే,మూడో నిందితుడు కేసు నుంచి బయటపడేందుకు రూ 50 కోట్లు ఎలక్ట్రోరల్ బాండ్ల రూపంలో బీజేపీకి అందజేశారని పేర్కొన్నారు.తనపై చట్టవిరుద్ధంగా తప్పుడుకేసుబనాయించారని,న్యాయపోరాటం చేసి కడిగిన ముత్యం మాదిరిగా బయటకు వస్తానని కవిత స్పష్టం చేశారు.

## ఎన్నికల విధుల నుండి మినహాయింపునివ్వాలి

- పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించాలి
- కలెక్టర్ కు టిపిటీఎఫ్ సంగారెడ్డి జిల్లా కమిటి ప్రాతినిధ్యం

**టీ మీడియా, మార్చి 26, సంగారెడ్డి :**



సమస్యలతో బాధపడుచున్న ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఎన్నికల విధుల నుండి మినహాయింపునివ్వాలని, జిల్లా వ్యాప్తంగా అన్ని పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ గారికి తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ సంగారెడ్డి జిల్లా కమిటీ ప్రాతినిధ్యం చేస్తూ, పరిపాలనాధికారి పరమేశం గారికి వినతి పత్రం అందజేశారు. గత ఎన్నికలలో వివిధ సమస్యలతో బాధపడుచున్న ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఎన్నికల డ్యూటీ వేసినందున సమస్యలతో సతమతమవుతూ విధులు నిర్వహించవలసి వచ్చింది. ఎన్నికల విధుల నుండి మినహాయింపు ఇవ్వాలని అధికారులను కలిసి కోరినప్పటికీ ఫలితం లేక సమస్యలతో విధులు నిర్వహించారు. గర్భిణీ స్త్రీలు, పాలిచ్చు తల్లులు, దీర్ఘకాలిక వ్యాధులున్నవారు, అంగ వైకల్యం, పిల్లల పెళ్లి తేదీలు ఎన్నికల తేదీకి దగ్గరున్నవారికి ఎన్నికల విధుల నుండి మినహాయింపునివ్వాలని మరియు పోలింగ్ కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ప్రాతినిధ్యం చేసిన వారిలో టిపిటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అనుముల రాంచందర్, జిల్లా కౌన్సిలర్ లక్ష్మయ్య యాదవ్ జిల్లా కార్యదర్శి మల్లికార్జున్ లు పాల్గొన్నారు.

### ఆంధ్రా, ఒరిస్సా సరిహద్దుల్లో

# భద్రతా దళాల కూబింగ్

**టీ మీడియా, మార్చి 26,మన్యం జిల్లా:**



మన్యం జిల్లా పార్వతీపురం ఆంధ్రా, ఒరిస్సా సరిహద్దు ల్లో, ఏవోబీ మావోస్టులు సంచరిస్తున్నారనే సమాచారం అందింది.ఈ మేరకు బీఎస్ఎఫ్ సీవో బీ డి.కాయ్ 65 బెటాలియ న్ పార్వతీపురం పరిధిలోని సుంకీ అటవీ ప్రాంతంలో ఈరోజు ఉదయం కూబింగ్ నిర్వహించారు. ఇందులో భాగంగా మావో యిస్టుల ఆయుధ తయారీ కేంద్రాన్ని భద్రతా దళాలు గుర్తించామని బెటాలియన్ కమాండ్ ఆఫ్ ఇన్స్పెక్టర్ సందీప్ కెర్‌కెట్టా తెలిపారు.మావోయిస్టుల ఆయుధ తయారీ కేంద్రం మన్యం జిల్లా పాచిపెంట మండలం కుంతాం బడేవలస, పద్మా పురం గ్రామాలకు మూడు, 4 కి.మీటర్ల దూరంలో ఉంది. కూంబింగ్‌లో భాగంగా భద్రతా దళాలు హేండ్ బౌలర్, టిగ్గర్ మెకానిజం, ఫిల్లర్లు, హేమర్, స్లీపర్, చేజల్, ఫైల్, కత్తులు, ఇనుప బిట్లను సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు.

## నాగేష్ మృతదేహానికి నివాళులర్పించిన మాజీ జెడ్పీటీసీ

**టీ మీడియా, మార్చి 26, చిన్నంబావి:**




చిన్నంబావి మండల పరిధి లోని చిన్నదగడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు గుజ్జుల నాగేష్ నాయుడు,అనారోగ్యంతో మరణించ్చినారు.విషయం తెలుసుకున్న కొల్లాపూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రామచంద్ర రెడ్డి,ఉమ్మడి విపనగండ్ల మండల మాజీ జెడ్పిటిసి కృష్ణ ప్రసాద్ యాదవ్,లు నగేష్ నాయుడు,మృతదేహానికి నివాళులర్పించి వారి కుటుంబానికి మనో ధైర్యం చెప్పారు. నగేష్ కుటుంబాని అన్ని విధాలా ఆదుకుంటామని అన్నారు.వారి వెంట చిన్నంబావి సర్పంచ్ రంజిత్ కుమార్,కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు తేజ రెడ్డి,ఉమేష్ నాయుడు, వడ్డేమన్ బిచ్చన్న,శంకర్ యాదవ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు,తదితరులు, పాల్గొన్నారు.మోదీ ఆశీస్సులతో అభివృద్ధి చేసి చూపిస్తా..

## నిషేధిత ప్లాస్టిక్ పై అవగాహన సదస్సు



**టీ మీడియా, మార్చి 26, గోదావరిఖని:**

రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం నిషేధిత ప్లాస్టిక్ పై అవగాహన సదస్సు కల్పించారు. రామగుండం, ఎన్టీపీసీ, గోదావరిఖని చౌరస్తా ప్రధాన రోడ్ల మార్గంలో ఉన్న కర్రి పాయింట్లు, హలీం కేంద్రాల వారికి ప్లాస్టిక్ వాడవద్దని అవగాహన కల్పించారు. అలాగే ధర్మకోల్ తో తయారు చేసిన ప్లేట్లలో కూడా ఆహార పదార్థాలు వడ్డించరాదని అవగాహన చేశారు. అనంతరం వివిధ చోట్ల తనిఖీలు నిర్వహించి, నిషేధిత ప్లాస్టిక్ స్వాధీనం చేసుకున్నారు.

## మహానందీశ్వని హుండీ ఆదాయం రూ.38,37 లక్షలు

- ఆలయ ఈవో కాపు చంద్రశేఖర్ రెడ్డి

**టీ మీడియా, మార్చి 26, మహానంది:**



మహానంది పుణ్యక్షేత్రంలో మంగళవారం హుండీ లెక్కింపు నిర్వహించగా దేవస్థానానికి రూ.38,37,413 లక్షల ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో కాపు చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. ప్రధాన ఆలయాల్లో భక్తులు 33 రోజులపాటు సమర్పించిన హుండీ కానుకలను ఆలయ ప్రాంగణంలోని అభిషేక మండపంలో సిబ్బందితో లెక్కించామన్నారు. ఇందులో స్వామి, అమ్మవారి ఆలయాలలోని హుండీలతోపాటు ఇతర హుండీలను లెక్కింపు నిర్వహించగా రూ.38,37,413లక్షలు వచ్చిందన్నారు. ఆలయాల ద్వారా రూ.37,86,188 అన్న ప్రసాదం హుండీ ద్వారా రూ.33,325 గోసంరక్షణ ద్వారా రూ.17,900 వేలు వచ్చినట్లు ఈవో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖా తరుపున వెలుగోడు గ్రూప్ దేవాలయముల కార్యనిర్వహణాధికారి వి జనార్ధన, మహానంది దేవస్థానం ఏఈఓలు మధు, వేంకటేశ్వరుడు ,ఆలయ అర్చకులు, సిబ్బంది, ఏజెన్సీ వర్కర్స్, శ్రీ తిరుమల బాలాజీ సేవా సమితి, బాలాజీ సేవా ట్రస్ట్,కర్నూల్ సేవకులు, తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడ కానూరులో అగ్ని ప్రమాదం

**టీమీడియా,మార్చి26, విజయవాడ**



నగర శివారు కానూరులో ఈరోజు అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. న్యూ ఆటోనగర్‌లోని ఆయిల్ శుద్ధి చేసే కేంద్రంలో భారీగా మంటలు చెలరేగాయి.దీంతో ఆ ప్రాంతంలో పొగ దట్టంగా అలముకుంది. ఘటనాస్థలికి చేరుకున్న అగ్నిమాపక శకటాలతో సిబ్బంది తీవ్రంగా శ్రమించి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. అనుమ తులు లేకుండా ఈ కర్మాగా రాన్ని నిర్వహిస్తున్నట్లు సమాచారం. మంగళవారం ఉదయం 8 గంటలకు ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఆ సమ యంలో సిబ్బంది ఎవరూ లేకపోవడంతో ప్రాణాపా యం తప్పింది. ఆస్తినష్టం భారీగా జరిగినట్లు అధికా రులు అంచనా వేస్తున్నారు. షార్ట్‌సర్క్యూట్ కారణంగానే ప్రమాదం జరిగినట్లు అను మానిస్తున్నారు..

## ఆరవ తరగతి, ఇంటర్ ప్రవేశాలకు ఆహ్వానం

**టీ మీడియా, మార్చి 26, మహానంది:**



మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలోని కస్తూరిబా ఉన్నత పాఠశాలలో 2024-2025 ఆరవ తరగతి, ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోవాల్సిందిగా పాఠశాల ప్రిన్సిపల్ హర్షిత తెలిపారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ.. అనాధలు, బడి బయట పిల్లలు, పేద విద్యార్థులు, ఎస్సీ,ఎస్టీ, బీసీ మైనారిటీ బిపిఎల్ కుటుంబాలకు చెందిన బాలికలకు ప్రాధాన్యత ఉంటుందన్నారు.దరఖాస్తు చేసుకునేవారు ఏపీ కేజీబీవీ వెబ్సైట్లో ఏప్రిల్ 11 లోపు, అర్హులైన బాలికలందరూ దరఖాస్తు చేసుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయునులు సలిబి, శిరీష, లక్ష్మి, దేవి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.



## పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా ఆర్కెపిలో కేంద్ర బలగాలతో ఫ్లాగ్ మార్చ్

- శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా ప్రజలు సహకరించాలి

**టీ మీడియా, మార్చి 26, రామకృష్ణాపూర్ :**
క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పార్లమెంట్ లోక్ సభ ఎన్నికల సందర్భంగా మంగళవారం సాయంత్రం రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాసులు ఉత్తర్వుల మేరకు మంచిర్యాల జిల్లా డిసిపి అశోక్ ఆదేశాల మేరకు బెల్లంపల్లి సబ్ డివిజన్ ఎసిపి రవికుమార్ ఆధ్వర్యంలో ప్రజలందరూ తమ ఓటు హక్కుని నిర్భయంగా సద్వినియోగం చేసుకునే విధంగా ఆర్కేపీ రామాలయం నుండి రాజీవ్ చౌక్ వరకు పోలీస్ సిబ్బంది, కేంద్ర బలగాలతో కలిసి ఫ్లాగ్ మార్చి నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ.. ఎన్నికల ప్రక్రియ ముగిసేంతవరకు పోలీస్ వారి నియమ నిబంధన సూచనలు పాటిస్తూ.. శాంతిభద్రలకు విఘాతం కలగకుండా ప్రతి ఒక్కరు ఎండాకాలం దృష్టిలో పెట్టుకొని ఉదయాన్నే తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, పోలీసులకు సహకరించాలని ఏసిపి కోరారు. ఈ కార్యక్రమంలో మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి, ఎస్సైలు జి.రాజశేఖర్, ఆంజనేయులు, రాజశేఖర్, ప్రవీణ్ కుమార్, ఏ ఎస్సైలు, మహిళ ఏ ఎస్సై ఇరుగురాల రజిత, మహిళా పోలీసులు,పోలీసు సిబ్బంది తోపాటు సి ఆర్ పి ఎఫ్ 100 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఆర్కెపి సిహెచ్ పి ని సందర్శించిన జిఎం మనోహర్

**టీ మీడియా, మార్చి 26, రామకృష్ణాపూర్ :**
క్యాతనపల్లి మున్సిపాలిటీ ఆర్కెపి సి హెచ్ పి ని సందర్శించిన మందమర్రి జిఎం మనోహర్ 2023 - 2024 సంవత్సరానికి ఇచ్చిన 22.3 లక్షల టన్నుల బొగ్గు రవాణాకు బదులుగా మంగళవారం వరకు అదనంగా ఏడు లక్షల టన్నుల బొగ్గు అధికంగా రవాణా చేసినందుకు జిఎం,ఏజీఎం, సిహెచ్ పి కార్మికులను అభినందించినారు. మిగిలిన ఈ వారం రోజులు ఇదేవిధంగా కష్టపడి సేఫ్టీ తో రవాణా చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏజీఎం నాగరాజు, ఈ.చంద్రమౌళి, సూపర్వైజర్స్, టెక్నీషియన్స్, కార్మికులు పాల్గొన్నారు.



## ఒక్క అవకాశం ఇవ్వండి

### -బీఆర్ఎస్ మెదక్ ఎంపి అభ్యర్థి వెంకట్రామిరెడ్డి

**టీ మీడియా, మార్చి 26, మెదక్ బ్యూరో :** ప్రజాసేవ చేయడానికే రాజకీయాల్లోకి వచ్చా.. ప్లీజ్ ఒక్క అవకాశం ఇవ్వండి.. గెలిస్తే 100 కోట్లతో పివిఆర్ ట్రస్ట్ ఏర్పాటు చేసి ప్రజాసేవ చేసి తరిస్తానని మాజీ కలెక్టర్, ఎమ్మెల్సీ, మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి అన్నారు.. సంగారెడ్డి పట్టణంలోని పిఆర్ఎస్ గార్డెన్ లో మంగళవారం మెదక్ పార్లమెంట్ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్రావు హాజరయ్యారు. ఈసంధర్భంగా ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ%% ఇది మొదటి సన్నాహక మీటింగ్ సమావేశమని, నేను మీ అందరికీ సుపరిపరిచితుడినని, నేను ఉమ్మడి మెదక్ లో 11 సంవత్సరాలు పని చేశానన్నారు. సంగారెడ్డిలోనే నివాసం ఉన్నానని, నా పిల్లలు ఇక్కడే చదువుకున్నారని.. నేను ఇక్కడి వాడినేనని, జిల్లా పరిధిలోని తెల్లాపూర్ లో నివాసముంటున్నారు. కేసీఆర్, హరీష్ రావు ఆదరాభిమానాలతో ఏడున్నర సంవత్సరాలు, జాయింట్ కలెక్టరుగా, 5 సంవత్సరాలుగా సిద్దిపేట కలెక్టర్ గా పని చేశానని స్పష్టం చేశారు. భారతదేశంలో ఒక్క కలెక్టర్ చేయలేని పనిని, ఒకే ప్రాంతానికి సేవలందించడం అనేది గర్వకారణంగా భావిస్తున్నానన్నారు. ప్రజల సమస్యలను నా ఇంటి సమస్యలుగా భావించి ప్రజా సేవ చేశాను. కాబట్టి ప్రజలు నన్ను గెలిపిస్తారనే, నమ్మకం ఉంది కనుకనే కేసీఆర్, హరీష్ రావులు నా మీద నమ్మకంతో ఎంపీ టిక్కెట్ కేటాయించారన్నారు.. పెద్దల సూచనలతో, ప్రజలందరి ప్రేమాభిమానంతో ఈ ఎన్నికల్లో తప్పక గెలుస్తాననే నమ్మకం ఉందన్నారు..

#### రూ.100 కోట్లతో పీవీఆర్ ట్రస్ట్ ఏర్పాటు..

నేను ఎంపీగా గెలిచిన వెంటనే 5 సంవత్సరాల కాలంలో రూ.100 కోట్లతో పేద ప్రజల చదువు కోసం పీవీఆర్ ట్రస్టు ఏర్పాటు చేసి సేవలందిస్తానన్నారు.. నేను రాజకీయాల్లో సంపాదించుకోవడానికి రాలేదని, సేవ చేయడానికి మాత్రమే వచ్చానన్నారు. ప్రతి సంవత్సరం 20కోట్లు పేద ప్రజల విద్యార్థుల చదువుకు ఖర్చుపెడతానన్నారు. అదేవిధంగా 7 నియోజక వర్గాలలో సుమారు 2 కోట్లు ఖర్చు పెట్టి ఫంక్షన్ హాల్ నిర్మిస్తానని హామీ ఇచ్చారు.

#### వెంకట్రామిరెడ్డి విజయం ఖాయం..

మాజీ మంత్రి హరీష్ రావు మెదక్ పార్లమెంట్ కు జరిగే ఎన్నికల్లో మెదక్ ఎంపిగా వెంకట్ రామిరెడ్డి గెలుస్తారని అన్నారు. ప్రజల సేవ చేస్తానడం చాలా గొప్ప నిర్ణయం, ఉమ్మడి మెదక్ ప్రాంతంలో ఉద్యోగరీత్యా ప్రజలకు అనేక రకాలుగా సేవ చేశారు. నిస్వార్థంగా సేవ చేయాలని చెప్పడం చాలా గొప్ప విషయం అన్నారు. రైతు రుణ మాఫీ విషయంలో కాంగ్రెస్ మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ చెప్పిన పథకాలు ఒక్కటి కూడా అమలు చేయకుండా ఏ మొఖం పెట్టుకొని ఓట్లు అడగడానికి వస్తారని అడిగారు. మరోసారి కాంగ్రెస్ కు ఓటు వేస్తే పనికిరాకుండా పోతుందన్నారు. ఈ విషయాలన్నీ ప్రజలకు తెలియజేయాలన్నారు. కాంగ్రెస్ కు ఓటు వేస్తే అది బీజేపీ లాభం చేకూరుతుందన్నారు. ఇప్పటికీ ఆలోచించి కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన వెంకట్ రామిరెడ్డిని గెలిపించాలన్నారు. రైతులను, మహిళలను, ఫెంచన్ దారులను మోసం చేసింది కాంగ్రెస్, కాబట్టి ఈ పార్లమెంట్ ఎన్నికల్లో తప్పక ప్రజలు గుణపాఠం చెప్పాలన్నారు. రేవంత్ రెడ్డి మీరిచ్చిన హామీలను నెరవేర్చాలని, గేట్లు తెరిచి ఇతర పార్టీ నాయకులను చేర్చుకోవడం కాదు. మొదట మీరు ప్రజలకిచ్చిన పథకాలను, హామీలను నెరవేర్చుటకు పాలనపై దృష్టి సారించాలన్నారు. బీఆర్ఎస్ పార్టీ కేవలం ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతుందన్నారు. మరోసారి మెదక్ బీఆర్ఎస్ అడ్డా అని తెలిపి బీఆర్ఎస్ మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డినీ గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, ఫరూక్ హుస్సేన్, శివకుమార్, పట్నం మాణిక్యం, ఎర్రోల్ల శ్రీనివాస్, నరహరి రెడ్డి, మంజుశ్రీ జైపాల్ రెడ్డి, మామిళ్ల రాజేందర్, విజేందర్ రెడ్డి, శివరాజ్ పాటిల్, దేశ్ పాండే, తదితరులు పాల్గొన్నారు.

# అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- పాత నేరస్తులు,రౌడీ షీటర్ల కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలి
- నెలవారీ నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ రక్షిత కె. మూర్తి



**టీ మీడియా, మార్చి 26, వనపర్తి బ్యూరో :**
జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ.. రాబోయే పార్లమెంటు ఎన్నికల దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ ఎన్నికల సంఘం సూచనల ప్రకారం బాధ్యతగా విధులు నిర్వర్తించాలని తెలియజేసారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో సమస్యాత్మక వ్యక్తుల,రౌడీషీటర్ల కదలికలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రజలంతా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా వారిలో భరోసా కల్పించే విధంగా పనిచేయాలని తెలిపారు. గంజాయి అక్రమ రవాణా,క్రికెట్ బెట్టింగులు, జూదం, మట్కా అలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున అక్రమ మద్యం, నగదు రవాణాను నిరోధించడంలో భాగంగా చెక్ పోస్ట్ లలో విధులు నిర్వర్తించే సిబ్బందిని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని సూచించారు. సరైన ఆధారాలు లేకుండా ఎవరైనా పరిమితికి మించి నగదును రవాణా చేస్తూ పట్టుబడితే ఎన్నికల నియమావళి ప్రకారం కేసుల నమోదు చేయాలని తెలిపారు. ప్రతి కేసులో 'క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్' ద్వారా నేరస్తులకు శిక్ష పడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవని హెచ్చరించారు. పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు,సిబ్బంది ఎల్లప్పుడూ రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రభుత్వ నిషేధిత గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు బానిసలై యువత తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. జిల్లా వ్యాప్తంగా హాట్ స్పాట్స్ ను గుర్తించి గంజాయిని రవాణా చేసే వ్యక్తులతో పాటు గంజాయిని సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి కఠినచర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని ముఖ్యమైన ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. దొంగతనం కేసుల్లో ప్రస్తుతం పోలీసు శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను ఉపయోగించి నేరస్తులను పట్టుకుని సొత్తును రికవరీ చేసి భాదితులకు త్వరతగతిన అందేలా చూడాలని తెలిపారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాల్లో నగదును కోల్పోయి, భాధితులు వెంటనే స్పందించి ఫిర్యాదు చేసినప్పుడు సైబర్ నేరగాళ్ళ ఖాతాలలో ఉన్న నగదును పుట్ ఆన్ హోల్డ్ లో ఉంచడమైనదని అన్నారు. అట్టి నగదును కోర్టు ద్వారా కొన్ని మార్గనిర్దేశాలతో భాదితులకు అందజేయడం జరిగితుందని తెలిపారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి(బ్లాక్ స్పాట్స్),వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు. ట్రాఫిక్ నియమాలను పాటించకుండా మద్యం సేవించి వాహనాలను నడుపుతూ.. ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ రామదాసు తేజావత్, డిఎస్పీ వేంకటేశ్వరరావు, డీసీఆర్బి డిఎస్పీ శ్రీ కృష కిశోర్, జిల్లాలోని వనపర్తి, కొత్తకోట, ఆత్మకూర్ సిఐలు,జిల్లా ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.

## భరోసా కల్పించాకే రోడ్డు వెడల్పు పనులు చేపట్టాలి

**టీ మీడియా, మార్చి 26, గోదావరిఖని:**



రామగుండం కార్పొరేషన్ అభివృద్ధి పేరుతో కొన్ని దశాబ్దాలుగా ఓల్డ్ అశోక్ ఏరియా, చౌరస్తా, హనుమాన్ నగర్, మేదరి బస్తి, ఏరియాలో సింగరేణి కంపెనీకి చెందిన క్వార్టర్సును ఆనుకొని చిరు వ్యాపారులకు చెందిన షాపులను ఏకపక్షంగా మున్సిపల్ కార్పొరేషన్ వారు ఎలాంటి భరోసా ఇవ్వకుండా రోడ్డు వెడల్పులో భాగంగా జెసిబి లతో కూల్చివేతకు పాల్పడడం సరైనది కాదని, ఇది అక్రమమని వెంటనే చిరు వ్యాపారులకు భరోసా ఇచ్చిన తర్వాతనే రోడ్డు వెడల్పు కార్యక్రమం చేపట్టాలని, మంగళవారం ఒక ప్రకటనలో ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం ఓసిపి ఫైవ్ పేరుతో జీడికే 5 ఇంక్లైన్ ను మూసివేసి, సమీప ప్రభావిత ప్రాంతాలైన ఫై ఇంక్లైన్ ఏరియా విటల్ నగర్, పరుశురాం నగర్ లలో, ఉన్న ప్రజలకు అనేక హామీలు ఇచ్చి వాటిని అమలు చేయలేదని ఆయన తెలిపారు. ఓసిపి ఫైవ్ వల్ల గోదావరిఖని దాంతోపాటు బ్లాస్టింగ్లతో ఇండ్లు బీటాలు పడటం జరుగుతుందని అన్నారు. గత ఎమ్మెల్యే చందర్ ఓసిపి రాకుండా అడ్డుకుంటానని చెప్పి, ప్రజలకు రోగాలు అంట పెట్టాడని ఆయన అన్నారు. ప్రస్తుత శాసనసభ్యులు మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ రామగుండం అభివృద్ధి పేరుతో చిరు వ్యాపారులకు చెందిన షాపులను కూల కొట్టించుతున్నాడని వారికి ప్రత్యాయం చూపకుండా షాపులను తొలగించడం సరైంది కాదని, ఆయన పేర్కొన్నారు. ఓల్డ్ అశోక్ ఏరియాలోని షాపులను అర్ధరాత్రి కూల కొట్టడం ఏమిటి అని ఆయన ప్రశ్నించారు. అర్ధరాత్రి రావడం కూలగొట్టడం, మేము కాదంటే మేము కాదు అని తప్పించుకోవడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. అభివృద్ధి పేరుతో చిరు వ్యాపారులకు చెందిన షాపులను ఇతరులకు అక్రమంగా కట్టబెట్టేందుకే సింగరేణితో గాని, మున్సిపల్ తో సంబంధం లేకుండా అర్ధరాత్రి షాప్ లను ప్రైవేటు వ్యక్తులు కూడా కొట్టడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. చిరు వ్యాపారులకు చెందిన షాపులకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా వారికి భవిష్యత్తులో అదే స్థలంలో షాపులు కేటాయిస్తామని, రాతపూర్వకంగా ఎలాంటి భరోసా ఇవ్వకుండా కూలగొట్టడానికి నష్టపరిహారం ఇవ్వకుండా ప్రభుత్వానికి సంబంధం లేని వ్యక్తులు కూల కొట్టడం ఏమిటని ప్రశ్నించారు. ఇంత అన్యాయం జరిగిన మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు పట్టించుకోరా అని ఆయన ప్రశ్నించారు. నీకు దుర్మార్గమైన చర్య అని ఆయన ప్రభుత్వంపై మండిపడ్డారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ రామగుండం అభివృద్ధి పేరుతో ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోకుండా అందరికీ ఆమోదయోగ్యమైన నిర్ణయం చేసేందుకు పట్టణ నగర పౌరులతో, మేధావులతో సమావేశం ఏర్పాటు చేసి, అభివృద్ధి చేయాలని ఆయన సూచించారు. లేదంటే బాధితుల పక్షాన పోరాడుతామని హెచ్చరించారు.

## ఏసీబీ వలలో ఎంపీడీవో, సీనియర్ అసిస్టెంట్

- తోటి ఉద్యోగి వద్దే లంచం డిమాండ్



**టీ మీడియా, మార్చి 26,కమ్మర్ పల్లి:**
తోటి ఉద్యోగి వద్ద రూ.8వేల లంచం డిమాండ్ చేసి ఎంపీడీవో, సీనియర్ అసిస్టెంట్ ఏసీబీకి పట్టుబడ్డ సంఘటన మంగళవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో చోటు చేసుకుంది. ప్రస్తుతం భిక్కనూర్ ఎంపీడీవో గా విధులు నిర్వర్తిస్తున్న సంతోష్ రెడ్డి డిమాండ్ చేసిన లంచం డబ్బులను కమ్మర్ పల్లి మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న హరిబాబు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఏసీబీ డిఎస్పి శేఖర్ గౌడ్ తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి%% గతంలో కమ్మర్ పల్లి మండల పంచాయతీ అధికారిగా విధులు నిర్వహించిన భాగయ్య నాలుగైదు నెలల క్రితం బదిలీపై ఇందల్వాయి వెళ్లి, చందూర్ లో అటాచ్ డ్యూటీ లో ఉన్నారు. బదిలీపై వెళ్లిన భాగయ్య సర్వీస్ రికార్డు బుక్కును ఆ సమయంలో కమ్మర్పల్లి ఎంపీడీవో గా విధులు నిర్వహిస్తున్న సంతోష్ రెడ్డి పంపాల్సి ఉండేది అన్నారు. సర్వీస్ రికార్డు బుక్ పంపకుండా డబ్బులు డిమాండ్ చేశాడని తెలిపారు. రూ.10వేలు ఇస్తేనే పంపిస్తామని చెప్పినట్లు తెలిపారు. తర్వాత రెండు మూడు సార్లు అడిగిన డబ్బులు ఇస్తేనే పంపిస్తామని స్పష్టం చేయడంతో తన వల్ల అంత డబ్బు ఇవ్వడం కాదని బాగయ్య ఎంపిడిఓ సంతోష్ రెడ్డికి చెప్పాడు. నీకు వేరే బిల్స్ కూడా వచ్చాయి%% అందులో నుండి ఇవ్వచ్చు కదా అని కూడా అడిగినట్లు తెలిపారు. తన వల్ల అంతా కాదని కొంత తగ్గించాలని బాగాయ్య కోరడంతో రూ.8వేలు ఇవ్వాలని అడిగాడు. అడిగిన కొద్ది రోజులకే ఎంపీడీవో సంతోష్ రెడ్డి భిక్కనూరుకు బదిలీపై వెళ్ళాడు. ఎంపీడీవో బదిలీపై వెళ్లడంతో సర్వీస్ రికార్డు బుక్ ట్రాన్స్ఫర్ అవుతుందని భాగయ్య భావించాడు.కానీ మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ హరిబాబుకు డబ్బులు ఇస్తేనే సర్వీస్ రికార్డు బుక్ పంపించాలని ఆదేశించి వెళ్ళాడు. భాగయ్య సర్వీస్ రికార్డు బుక్ గురించి అడిగిన హరిబాబు పంపలేదు. డబ్బులు ఇస్తేనే పంపిస్తామని స్పష్టం చేయడంతో ఏం చేయాలో అర్థం కాక ఏసీబీ అధికారులను సంప్రదించాడన్నారు.మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో బాగయ్య నుండి డబ్బులు తీసుకుంటున్న సీనియర్ అసిస్టెంట్ హరిబాబును రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని రూ.8వేలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. హరిబాబును అదుపులోకి తీసుకొని విచారించడంతో ఎంపీడీవో సంతోష్ రెడ్డి చెప్పినందునే తాను డబ్బులు తీసుకున్నట్లు స్పష్టం చేయడంతో బదిలీపై భిక్కనూరు వెళ్లిన ఎంపీడీవో సంతోష్ రెడ్డిని బిక్కనూరు మండల పరిషత్ కార్యాలయంలో అదుపులోకి తీసుకున్నట్లు వివరించారు. తొందరలోనే ఏ1 సంతోష్ రెడ్డి, ఏ2 హరిబాబును రిమాండ్ కి పంపిస్తామని ఏసీబీ డీఎస్పీ తెలిపారు. కాగా మండల చరిత్రలో తొలిసారి ప్రస్తుతం విధుల్లో ఉన్న ఒకరు, బదిలీపై మిగిలిన మరొక అధికారి ఏసీబీ అధికారుల వలలో చిక్కుకోవడం సంచలనంగా మారింది. ఈ దాడుల్లో ఏసీబీ సీఐలు నాగేష్, శ్రీనివాస్, వేణు కుమార్ పాల్గొన్నారు.



## సినీ నటి రాధిక ఆస్తి విలువ రూ .53 కోట్లు

**టీ మీడియా, మార్చి 26,విరుదునగర్:**తమిళనాడు లోని విరుదునగర్ నుంచి బరిలోకి దిగిన భాజపా అభ్యర్థి, ప్రముఖ నటి రాధికా శరత్ కుమార్ నామినేషన్ దాఖలు చేశారు. ఇందులో తన మొత్తం ఆస్తుల విలువను రూ.53.45కోట్లుగా ప్రకటించారు. రూ.33.01లక్షల నగదు, 75 తులాల బంగారం, 5 కేజీల వెండి ఆభరణాలు, వస్తువులతో కలిపి రూ.27.05కోట్ల చరాస్తులున్నట్లు రాధిక నామినేషన్‌లో పేర్కొన్నారు.రూ.26.40కోట్ల స్థిరాస్తులతో పాటు రూ.14.79కోట్ల అప్పులు ఉన్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం ఆమె రాడాన్ మీడియా వర్క్స్ ఇండియా లిమిటెడ్ సంస్థకు మేనేజింగ్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నట్లు తెలిపారు.ఇటీవల రాధిక భర్త, నటుడు ఆర్. శరత్ కుమార్ తన పార్టీ ఆల్ ఇండియా సమతువ మక్కల్ కట్చి ని భాజపాలో విలీనం చేశారు . ఈ క్రమంలోనే విరుదునగర్ నుంచి కాషాయ పార్టీ ఆమెను నిలబెట్టింది. ఈ స్థానానికి తొలి దశలోనే ఏప్రిల్ 19న పోలింగ్ జరగనుంది. రాధిక ఎన్నికల్లో పోటీ చేయడం ఇదే తొలిసారి.



## ఇంక్లైన్ కాలనీలో ముమ్మరంగా తనిఖీలు

**టీ మీడియా, మార్చి 26, రామగుండం:**
పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో గోదావరిఖని టూ టౌన్ సిఐ బి. రవీందర్ 8 ఇంక్లైన్ కాలనిలో తనిఖీలు ముమ్మరం చేశారు. మంగళవారం రాత్రి సీఐ తన సిబ్బందితో కలిసి 8ఇంక్లైన్ కాలనీలో పరిసర ప్రాంతాలలో పోలీస్ సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ.. ఎవరైనా అపరిచిత వ్యక్తులు కనబడితే వెంటనే 100కు డయల్ చేసి పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. ఏదైనా విలువైన సమాచారం ఉంటే సీఐ నెంబర్ 8712656520కు కాల్ చేసి సమాచారం అందించాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. సిఐ వెంట ఎస్సైలు వెంకటేష్, సనత్ ,హెడ్ కానిస్టేబుల్ కృష్ణారెడ్డిలు ఉన్నారు.



## వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం

**టీ మీడియా, మార్చి 26, రామకృష్ణాపూర్ :**
క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ లో గల శ్రీ శ్రీ శ్రీ అలివేలు మంగమ్మ, పద్మావతి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అర్చకులు సముద్రాల కరుణాకర్ ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాల్లో అలివేలు మంగమ్మ, పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామికి కళ్యాణం ఘనంగా సోమవారం రాత్రి జరిపించారు. మంగళవారం స్వామివారికి చక్కెర స్నానాలు, అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ మెంబర్స్ అందరూ పాల్గొన్నారు.


టి- మీడియా న్యూస్ ఏజెన్సీ & మీడియా కన్సల్టెన్సీ
GST IN - 36FDKPS 1308PZX
అన్ని పార్టీలు వారికి రాజకీయ ఉపన్యాస పాయింట్స్
- ప్రత్యేక (డిజిటల్, ప్రింట్) సంచికలు
- సోషల్ మీడియా సర్వీసెస్
- పత్రికలకు వార్తలు, స్టోరీలు
- అన్నిరకాల యాడ్స్ డిజైనింగ్
tmedia.net.in, epaper.tmedia.net.in, News Agency & Media Consultancy, Youtube Channel, Facebook, Instagram, Twitter
ప్రెస్‌మీట్ ఏర్పాటు, ప్రెస్‌నోట్లు తయారీ, ప్రత్యేక దిన పత్రిక డిజిటల్ ఎడిషన్‌లు కోసం
దేశంలో ఎక్కడి వారు అయిన సంప్రదించండి :
8919710365 కు కాల్ చేయండి

మార్కెటింగ్‌లో పార్ట్ టైమ్/ఫుల్ టైమ్ పని చేయుటకు కావలెను
టీ మీడియా లోని ప్రింట్ /ఈ పేపర్ /పెళ్లి పందిరి /ఆన్లైన్ విభాగం /ఎలక్ట్రానిక్ విభాగం ల లో (టోటల్ తెలుగు మీడియా) మార్కెటింగ్ లో పార్ట్ టైమ్/ఫుల్ టైమ్.. (30నుండి 40శాతం )కమిషన్ బేసిక్ పై పని చేయూటకు ఆసక్తి ఉన్నవారు 8500515365 కి పంపగలరు. అవసరం అయిన శిక్షణ ఇస్తాము. నెలకు కనీసం గా రు 20వేలు ఆదాయం పొందే అవకాశం ఉంటుంది.
తమ వివరాలు :
పేరు :..........................................
ప్రస్తుత నివాసం :..........................చదువు :....................
సెల్ నెంబర్ :..........................................